## బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకుడు



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవాబ్‌పేట, అక్టోబర్ 27 : మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దామోదరాచారి శుక్రవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జడ్చర్లలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. అలాగే మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రాంప్రసాద్, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

## నవంబర్ 2 నాటికి సౌకర్యాలు పూర్తి కావాలి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 27 : నవంబర్ 2వ తేదీ నాటికి అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తి సౌకర్యాలు ఉండేలా చూడాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుంచి వీసీ ద్వారా సంబంధిత ఎన్నికల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. అక్టోబర్ 19వ తేదీ నాటికి వచ్చిన అన్ని ఫారాలను పరిష్కారించాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులకు పోస్టల్‌బ్యాలెట్‌కి సంబంధించిన ఫారం-12 అందజేయడంతోపాటు వాటిని తిరిగి తీసుకోవాలన్నారు. రెండో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. మొదటి రోజు నిర్వహించిన పీవో, ఏపీవో శిక్షణా కార్యక్రమానికి హాజరుకాని వారికి శనివారం ఒక అవకాశం ఇచ్చి హాజరుకానట్లు అయితే షోకాజ్ నోటీసులు జారీ చేసి సస్పెండ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలను ప్రత్యేకంగా సమీక్షించారు. కార్యక్రమంలో జడ్చర్ల రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు, మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి అనీల్‌కుమార్, దేవరకద్ర రిటర్నింగ్ అధికారి నటరాజ్ ఉన్నారు.

## దేవునిగుట్ట తండా పోలింగ్ స్టేషన్ పరిశీలన

జడ్చర్ల, అక్టోబర్ 27 : జడ్చర్ల మండలం దేవునిగుట్టతండాలో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ స్టేషన్‌ను శుక్రవారం డీఆర్డీవో యాదయ్య పరిశీలించారు. దేవునిగుట్ట పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లో కనీస వసతులైన మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యం, ర్యాంప్, తదితర సౌకర్యాలు లేకపోవడంతో అక్కడ అన్ని ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు అన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీపీవో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఉమాదేవి, సర్పంచ్ రాములునాయక్, బాబునాయక్, ఎంపీవో జగదీశ్, కార్యదర్శి ఉదయ్ పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

జడ్చర్ల, అక్టోబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు, ఎన్నికల అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో రూ.50వేల కంటే ఎక్కువ తీసుకెళ్తే ఆ డబ్బులను సీజ్ చేస్తున్నారు. శుక్రవారం జడ్చర్లలో బూరెడ్డిపల్లి రోడ్డులో ఎన్నికల ఫ్లైయింగ్‌స్క్వాడ్ టీంలు వాహనాల తనిఖీ నిర్వహించాయి. ఓటర్లను మభ్యపెట్టేందుకు వాహనాలలో డబ్బు, మద్యం తరలించే అవకాశం ఉండడంతో వారిపై నిఘా పెంచారు. జడ్చర్ల నియోజకవర్గంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు ఎన్నికల నిబంధనలను పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

### మిడ్జిల్‌లో..

మిడ్జిల్, అక్టోబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో నగదు, అక్రమ లిక్కర్ తరలింపును అడ్డుకునేందుకే తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు, ఎన్నికల అధికారులు తెలిపారు. శుక్రవారం మండలంలోని వాడ్యాల్ గేటు సమీపంలో వాహనాలను తనిఖీ చేపట్టారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం అనుమతి లేకుండా తరలిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

## అర్థిక సాయం అందజేత

రాజాపూర్, అక్టోబర్ 27 : మండలంలోని చెన్నవెల్లి గ్రామానికి చెందిన బోయ నర్సింహులు కూతురు స్రవంతి, నర్సింగ్‌తండా రాంచందర్ కూతురు మంజుల వివాహానికి దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యురెడ్డి రూ.10వేల చొప్పున అర్థిక సాయం ప్రకటించారు. శుక్రవారం అభిమన్యు యువసేన సభ్యులు వివాహ వేడుకలకు హాజరై అర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



జడ్చర్ల : ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి



జడ్చర్లటౌన్ : 23వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు



మిడ్జిల్ : వాడ్యాల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

జడ్చర్ల/జడ్చర్లటౌన్, అక్టోబర్ 27 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్చర్ల మున్సిపాలిటీలోని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 24వ వార్డులో పద్మావతికాలనీ, తాలూకా క్లబ్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కనివిని ఎరుగని రీతిలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. మున్సిపాలిటీలోని 24వ వార్డులో 90శాతం అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చేరుతున్నాయన్నారు. నియోజకవర్గం, పట్టణం మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శుక్రవారం కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికెళ్లి ఓటర్లను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలను అందుతాయని వివరించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూర్యప్రకాశ్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి

మిడ్జిల్, అక్టోబర్ 27 : బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు నాలుగు టీమ్‌లుగా ఏర్పడి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని వాడ్యాల్, దోనూర్, కొత్తపల్లి, వెలుగొమ్ముల తదితర గ్రామాల్లో జోరుగా ప్రచారం చేశారు. పని చేసే బీఆర్ఎస్ పార్టీ వెంట ప్రజలు ఉండాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులుగుప్తా, జైపాల్‌రెడ్డి, రవికుమార్, శ్రీనివాసులు, ఎల్లయ్యయాదవ్, శివప్రసాద్, వెంకట్‌సాగర్, కాడయ్య, సుకుమార్, భిక్షపతి, బుచ్చయ్య, చంద్రయ్య, భీమ్‌రాజు, వెంకటయ్య, నవీనాచారి, ఉదయ్‌కుమార్, అయ్యప్ప, నర్సింహ, రాము, నాగరాజు, కుమార్, శివ, రాజు పాల్గొన్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, అక్టోబర్ 27 : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్ల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. మండలంలోని గౌతాపూర్‌లో సర్పంచ్ రమేశ్‌తో కలిసి శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, ప్రకాశ్‌గౌడ్, శ్రీశైలం, లింగం, యాదిలాల్, నర్సింహ, వెంకటేశ్ పాల్గొన్నారు.

### ఊర్కొండలో..

ఊర్కొండ, అక్టోబర్ 27 : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలో ఇప్పాపహాడ్, నర్సంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బారీ మెజార్టీతో గెలువాలని పబ్బాతి ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్‌రెడ్డి, గిరి నాయక్, వీరారెడ్డి, గోపాల్‌గుప్తా, నాయకులు పాల్గొన్నారు.

### నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, అక్టోబర్ 27 : మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేపట్టిన ప్రచారం ఊపందుకున్నది. శుక్రవారం మండలంలోని నవాబ్‌పేట, యన్మన్‌గండ్ల, హజిలాపూర్, రుద్రారం, కాకర్జాలతండా, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ శీనయ్య, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సర్పంచులు గోపాల్‌గౌడ్, జయమ్మ, హన్మంతు, గంగమ్మ వెంకటేశ్, లలితమ్మ, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు శ్రీను, నాయకులు వినోద్‌రావు, కృష్ణగౌడ్, బాలకిష్టయ్య, చెన్నయ్య, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఓటు వేయండి

హన్వాడ, అక్టోబర్ 27 : మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం మునిమోక్షం, కొత్తపేట, హన్వాడ, ఇబ్రహీంబాద్, షేక్‌పల్లి గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధిని చూసి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో చెన్నయ్య, జంబులయ్య, అంజన్న, రాఘవులు, పాపయ్య, శ్రీనివాసులు, యాదయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, బాలకిష్టయ్య, వెంకటేశ్ ఉన్నారు.



బాలానగర్ : ఓటర్లను అభ్యర్థిస్తున్న నాయకులు



నవాబ్‌పేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



హన్వాడ : మునిమోక్షంలో ప్రచారం చేస్తున్న నాయకులు

## 16వ వార్డులో రైతుల నిరసన

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 27 : రైతుల, దళితుల, బీసీ బంధు పథకాలు నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కోడ్ పేరుతో అమల్లో ఉన్న పథకాలు అపేందుకు చేస్తున్న కుట్రలను నిరసిస్తూ శుక్రవారం 16వ వార్డు బోయపల్లిలో బీఆర్ఎస్ నాయకులు, రైతుల ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి కోడ్ పేరుతో నీచరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోతీలాల్, పత్తివెంకట్రాములు, సత్యనారాయణ, బాలరాజుగౌడ్, వినోద్‌గౌడ్, నాగిరెడ్డి, యాదయ్య, నరసింహులు, రవినాయక్, గోపాల్, అబ్దుల్‌హఫీజ్, రఘురెడ్డి, రాములు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

హన్వాడ, అక్టోబర్ 27 : రైతుబంధు ఇవ్వడం వృథా అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం హన్వాడలో తాండూర్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయానికి పగలు 4గంటలు రాత్రికి మూడు గంటల విద్యుత్ ఇచ్చేవారు. ప్రస్తుత్తం బీఆర్ఎస్ ప్రభుత్వం 24గంటల విద్యుత్ ఇస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం వస్తే వారికి తగ్గిన బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొండ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ గంగాపూరి, నాయకులు జంబులయ్య, శ్రీనివాసులు, నాగన్న, చెన్నయ్య, సత్యం, యాదయ్య, మాధవులుగౌడ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని అందుకోవాలి

హన్వాడ, అక్టోబర్ 27 : గురువారం రాత్రి మండలంలోని వేపూర్ గ్రామంలో రోడ్డు వెంట రాజమ్మ(45) నాడుచుకుంటూ వెళ్తుండగా కొత్తలాబాద్ గ్రామానికి చెందిన శివరెడ్డి బైక్‌తో ఢీకొట్టాడు. దీంతో ఆమెకు తీవ్రగాయాలు కావడంతో వెంటనే చికిత్స కోసం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. శుక్రవారం బైక్‌తో ఢీకొట్టిన శివరెడ్డి ఆయన వెంట ఉన్న చంద్రశేఖర్‌రెడ్డిని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి వారితో ఎస్సై రవినాయక్ విచారణ చేస్తుండగా చంద్రశేఖర్‌రెడ్డి బయటకు రావడంతో రాజమ్మ కుటుంబ సభ్యులు ఆయనపై దాడి చేయడంతో ఎస్సై బయటకొచ్చి వారిని చెదర గొట్టడంతో తమకు న్యాయం చేయకూడ వారిని కుర్చోపెట్టుకుంటావా అని రాజమ్మ కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. తమపై దాడి చేసిన ఎస్సై క్షమాపణ చెప్పాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో కొద్దిసేపు రోడ్డుపై వాహనాలు ఆగిపోవడంతో ఎస్సై అక్కడికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులకు క్షమాపణ చెప్పాడంతో ఆందోళన విరమించారు. శివరెడ్డి బాధిత కుటుంబానికి రూ.4.50లక్షలు ఇస్తామని రాజీ కుదిరింది.